# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–5 జనవరి 12, 2015

ప్రజలు తమ విజ్ఞప్తులు, ఫిర్యాదులు చెప్పడానికి, సమస్యలు విన్నవించడానికి ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్‌కు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. వరంగల్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదివారం ప్రభుత్వం తరపున 040–23454071 నంబర్‌ను ప్రకటించారు. సోమవారం సాయంత్రం వరకు వివిధ జిల్లాల నుండి ఈ నంబర్‌కు 2534 మంది తమ సమస్యలు చెప్పుకున్నారు. ఫొన్ చేసిన ప్రతి ఒక్కరికి రిప్లయ్ మెసెజ్ కూడా అందింది. ఈ నంబర్ ద్వారా ప్రస్తుతం 30 లైన్లు పనిచేస్తున్నాయి. అయినప్పటికి సరిపోవడం లేదు. లైన్లు బిజీగా ఉంటున్నాయి. దీంతో మరో 30 లైన్లు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నది. ఒకేసారి 60 మంది ఫోన్ ద్వారా ప్రభుత్వాన్ని సంప్రదించే వెసులుబాటు కలుగుతుంది. త్వరలోనే ఇదే నంబర్‌కు ఎస్ఎమ్ఎస్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ మేయిల్ ద్వారా కూడా ఫిర్యాదులు పంపే సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అన్ని శాఖలు, అన్ని అంశాలకు సంబంధించి ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించింది ప్రభుత్వం. త్వరలోనే ఈ మేయిల్ ఐడిని కూడా ప్రకటిస్తుంది. ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులను శాఖల వారిగా విభజించి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది.

---

సిపిఆర్ఓ టు సిఎం